గెలిపిస్తే మరింత అభివృద్ధి


పర్వతగిరి: పెద్దతండాలో మాట్లాడుతున్న రమేశ్


పర్వతగిరి: ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

- బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేశ్

పర్వతగిరి : వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ముంజాలకుంటతండా, పెద్దతండా, బూర్గుమళ్ల, మోత్యతండా, మంగ్యాతండా, రావూరు, అన్నారం, కల్లెడ, దూపతండా, పర్వతగిరి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు గులాబీ పార్టీకి అధికారం ఇస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన చరిత్ర బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. 24గంటల విద్యుత్, రైతు బీమా, కల్యాణలక్ష్మి, వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్ ఇస్తూ ఆదుకోవడమే కాకుండా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. 50ఏళ్లు పాలించిన పార్టీలు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోక, కమీషన్లకే పరిమితం అయ్యారన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ పని చేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ, కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలు రాగానే కొత్త బిచ్చగాడిలా ప్రతిపక్ష నాయకులు గ్రామాల మీద పడి ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారిని తరిమికొట్టి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మీ కష్ట సుఖాల్లో భాగస్వామ్యం అయ్యే అరూరి రమేశ్‌ను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


మడికొండలో ప్రచారం చేస్తున్న కార్యకర్తలు

అరూరి రమేశ్‌ను గెలిపించాలని ప్రచారం

మడికొండ : బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని కోరుతూ గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండలో కార్యకర్తలు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. మరోసారి అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్, జి.రాజు, రాసమల్ల వెంకటస్వామి, రాజు, కడమంచి మహేందర్, వల్లెపు ఉపేందర్, సాంబరాజు, రమేశ్, విష్ణు, కల్యాణ్, రాకేష్, వినయ్, రోహిత్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సంపూర్ణ మద్దతు బీఆర్‌ఎస్‌కే

ఐనవోలు : దివ్యాంగుల సంపూర్ణ మద్దతు బీఆర్‌ఎస్‌కే ఉంటుందని రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండలంలోని పున్నేలు క్రాస్ సమీపంలోని ఓ గార్డెన్‌లో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరూరి రమేశ్ హాజరై దివ్యాంగులతో ముచ్చటించి వారితో సెల్ఫీలు దిగి ఉత్సాహ పరిచారు. అనంతరం వారితో కలిసి భోజనం చేసి కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగులు విపరీతమైన బాధలు అనుభవించారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగుల సమస్యలు దూరమైనట్లు గుర్తుచేశారు. 100 శాతం సబ్సిడీతో దివ్యాంగులకు ఉపకరణాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని కొనియాడారు. కార్యక్రమంలో రుణ విమోచన సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకన్న, దివ్యాంగుల రాష్ట్ర, జిల్లా నాయకులు జన్ను రాజు, మున్న, రవీందర్‌రావు, ఆరూరి రంజిత్, మంతుర్తి రమేష్, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలు: మద్దతు తెలుపుతున్న వాసుదేవరెడ్డి

అరూరి రమేశ్‌ను ఆశీర్వదించండి

హసన్‌పర్తి : అరూరి రమేశ్‌ను ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ నాయకుడు సుదర్శన్ పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని దళిత కాలనీలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారికి దళితబంధు పథకాన్ని వర్తింపజేయనున్నట్లు చెప్పారు. దశల వారీగా పథకం అందించనున్నట్లు వివరించారు. దళితుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పుట్ట రవి, బోడ యుగంధర్, ఆరెపల్లి పవన్, మేకల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గరీబోళ్ల పెద్దిని గెలిపించండి


సుదర్శన్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


నర్సంపేట: వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న సుదర్శన్‌రెడ్డి

- బీఆర్‌ఎస్ నర్సంపేట అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : నియోజకవర్గంలో గరీబోళ్లకు అండగా నిలిచే పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నర్సంపేట అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలో పలు వార్డుల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేశానని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల భవిష్యత్‌కు భరోసా కల్పించడానికి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. నర్సంపేటలో పేదలకు అందుబాటులో పెద్దాస్పత్రి, పాకాల ఆడిటోరియం, టీ-డయాగ్నస్టిక్, సెంట్రల్ లైటింగ్, సీసీ, బీటీ రోడ్లు వంటి పనులు చేసి పట్టణాన్ని అభివృద్ధి చేశానని అన్నారు. ప్రశ్నించే వారిపై దాడులు చేసే వారిని, వ్యక్తిగత విమర్శలు చేసే వారికి నర్సంపేట ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. నర్సంపేటలో మరో సారి తనను గెలిపిస్తే మిగిలిన పనులన్నీ పూర్తి చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తమ్మి కిల్లి కట్టు..

నర్సంపేట పట్టణంలోని పలు వీధుల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో పాన్‌షాప్ వద్దకు వెళ్లి తమ్ముడు కిల్లి కట్టు.. ఓటు మర్చి పోకు అంటూ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఓటు అభ్యర్థించారు.

పెద్ది గెలుపునకు బీఆర్‌ఎస్ ప్రచారం

చెన్నారావుపేట : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపునకు ఆ పార్టీ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఈర్యతండాలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ముందుగా దుర్గమాత ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. కారు గుర్తుకు ఓటేసి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, హంస విజయరామరాజు, కందకట్ల సాంబయ్య, మహేందర్‌రెడ్డి, కుసుమ నరేందర్, గట్ల కృష్ణయ్య, రాంబాబు, సతీష్, మూడు రమేశ్, రాజు తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

రాయపర్తి : మండలంలోని సుభాష్‌తండా, దరియతండా, మొరిపిరాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. నాగపురి ఎల్లగౌడ్, బొమ్మెరబోయిన ఎల్లయ్య, యాకయ్య, బాదావత్ లచ్చునాయక్, లకావత్ బాలు, భూక్యా విష్ణు, తేజావత్ దేశాయ్, తేజావత్ చందు, భూక్యా సంతోష్ బీఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పూస మధు, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, నాగపురి అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో..

చెన్నారావుపేట : మండలంలోని బోజేర్వు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు గడ్డల మల్లయ్య, సైరాల భద్రయ్య, మాలోత్ శ్రీను, గడ్డల రమేశ్, నూకల సూరయ్య మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. భూక్యా గోపాల్‌నాయక్, బిల్లా ఇంద్రసేనారెడ్డి, సదయ్య, హరీష్, సతీష్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులను నిలదీయాలి

నర్సంపేట : ఓట్ల కోసం వచ్చే బీఆర్‌ఎస్ నాయకులను ఇంటికో ఉద్యోగం ఏమైందని నిలదీయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 3, 13, 14, 15, 16, 19, 23, 24వార్డులతో పాటు పలు వార్డుల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీపీ మోతె కళావతి తెలిపారు. ఎన్నికల సమయం కావడంతో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు హాజరుకాకపోవడంతో కోరం లేదని వాయిదా వేసినట్లు తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం


వర్ధన్నపేట: మాట్లాడుతున్న శాంతరాజ్


నెక్కొండ: సదస్సులో మాట్లాడుతున్న రేణుక

వర్ధన్నపేట : హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ శాంతరాజ్ అన్నారు. డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాంతరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతోందో వివరించారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీతేందర్‌రెడ్డి, అధ్యాపకులు జ్యోతిర్మయి, మాధవిరెడ్డి, తిరుపతి, ప్రవళిక, మురళీ, విద్యార్థులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో..

నెక్కొండ : ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ఎయిడ్స్‌కు మందు లేదని.. నివారణ ఒక్కటే మార్గమని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఔట్ రిచ్ వర్కర్ రేణుక అన్నారు. స్థానిక మోడల్ స్కూల్‌లో డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ (హెచ్ఐవీ)పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రాణాంతకమైన వ్యాధి బారిన పడకుండా.. తగు జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం ఉందన్నారు. ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష చూపొద్దని, ప్రేమతో ఆదరించి, చేయూత నివ్వాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రణయ్‌కుమార్, సిబ్బంది ఉదయశ్రీ, అమీనా, విజయ్‌కుమార్, స్వామి, రమేశ్, సంస్థ సిబ్బంది లక్ష్మి, విజయ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అంజనేయులు

ఖానాపురం : మండల కేంద్రంలోని సబ్‌మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక సహకార సంఘం సీఈఓ ఆంజనేయులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నదాతలు ఆగం కావొదదని, దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మేరుగు రాజు, వినయ్, వీరేష్, బోడ దేవా, నూనెల కుమార్, లింగయ్య, రవి, రూప్‌సింగ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై కార్తీకమాస పూజలు

మడికొండ: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 46వ డివిజన్ మడికొండ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఉదయం సంప్రోక్షణ అనంతరం స్వామివారికి ప్రభాత సేవతో పాటు గోపూజ, అఖండ దీపారాధన, ప్రాతఃకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రామాలయంలోనూ స్వామివారికి విశేష అర్చనలు చేశారు. సాయంకాలం సంధ్యాసమయంలో హరిహరులకు ఆకాశదీపోత్సవం జరిపించి, శివాలయంలో ప్రదోషకాల రుద్రాభిషేకం, నీరాజన మంత్రపుష్పం, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణధికారి శేషుభారతి తెలిపారు. అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పారుపల్లి సత్యనారాయణశర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


ఆకాశదీపం వెలిగిస్తున్న అర్చకులు, భక్తులు

భద్రకాళిని దర్శించుకున్న వేణుమాధవ్‌రెడ్డి

హన్మకొండ కల్చరల్: భద్రకాళి అమ్మవారిని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ స్టేట్ ఆడిట్ వేణుమాధవ్‌రెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ఈఓ, అసిస్టెంట్ కమిషనర్ శేషుభారతి ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ముందుగా ఆది శంకరులు, వల్లభ గణపతిని వేణుమాధవ్ దర్శించుకుని ఆ తర్వాత అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి మహాదాశీర్వచనం చేశారు.

సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

విద్యారణ్యపురి : హనుమకొండ హంటర్‌రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ, పీజీ కళాశాలల్లో పీజీ కోర్సులైన ఎమ్మెస్సీ స్టాటిటిక్స్, ఎంఏ పొలిటికల్ సైన్స్‌లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 24న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు మహిళా గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు ఆయా పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 24న సాయంత్రం 4గంటల వరకు తమ విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఒక జిరాక్స్ సెట్, రెండు ఫొటోలతో కోఆర్డినేటర్ డాక్టర్ సాంబలక్ష్మిని సంప్రదించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు హంటర్‌రోడ్డులోని పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న మహిళా గురుకుల కళాశాలలో గానీ 79950 10676 నంబర్‌లో గాని సంప్రదించాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం


సంగెం: బైక్‌పై వస్తు ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి, ఎంపీ దయాకర్


గీసుకొండ: ప్రచారంలో మాట్లాడుతున్న ధర్మారెడ్డి

- ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం..
- బీఆర్‌ఎస్ పరకాల అభ్యర్థి, ఎమ్మెల్యే ధర్మారెడ్డి, ఎంపీ దయాకర్

ఖిలా వరంగల్ : పేదల అభివృద్ధి, సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని బీఆర్‌ఎస్ పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ 17వ డివిజన్ గాడిపెల్లి, బొల్లికుంటలో స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు, నాయకులు సోల్తి భూమాత, తుమ్మ రవీందర్‌రెడ్డి, కత్తెరపల్లి దామోదర్, పసునూరి వజ్రయ్య ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలకు ఎలాంటి ప్రణాళిక లేదని ఆరోపించారు. ఢిల్లీ, కర్ణాటక నుంచి వచ్చే పొలిటికల్ టూరిస్టులతో కలిగే ప్రయోజనాలు శూన్యమని అన్నారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని వివరించారు. సమర్థవంతమైన పాలనను అందిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతోందన్నారు. కార్యక్రమంలో సోల్తి రామస్వామి, మచ్చిక రాజు, బొజ్జం సుధాకర్, వేమనరెడ్డి, బాబురావు, యాకూబ్, రఫీ, టోని, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

సంగెం : నియోజకవర్గ అభివృద్ధిని చూసి మళ్లీ తనను ఆదరించాలని బీఆర్‌ఎస్ పరకాల అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. గురువారం మండలంలోని పెద్దతండా, లోహిత, షాపూర్, సోమ్లాతండా, తీగరాజుపల్లి, సంగెం, కుంటపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెనిఫేస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీ పథకాలను చెబుతున్నారని కానీ, ఆపార్టీకే గ్యారంటీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అరువు తెచ్చుకున్నదని అతను తిరిగి వెళ్లిపోవడం ఖాయమన్నారు. 15 ఏళ్లుగా ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నానన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే నియోజక వర్గాన్ని అన్ని విధాల మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికల అనంతరం గృహలక్ష్మి లబ్ధిదారుల అకౌంట్‌లో డబ్బులు జమ చేస్తామన్నారు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. గత పాలకులు ఏనాడు తండాలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ వచ్చాక తండాల రూపురేఖలు మారిపోయి పట్టణాల వలే అభివృద్ధి చెందింది వాస్తవం కాదా.. ఆలోచించుకోవాలన్నారు. రైతులకు రైతు బంధు ఇస్తున్నామని, భూమి లేని ప్రతి కుటుంబానికి కేసీఆర్ బీమా ద్వారా రూ.5లక్షల బీమా అందిస్తామన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.3,000 ఇస్తామన్నారు. ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ధర్మారెడ్డిని మరోసారి గెలిపించుకోవాలి

పరకాల నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన ధర్మం గల ధర్మారెడ్డిని మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ ప్రజలను కోరారు. మండలంలోని లోహితలో ఆయన చల్లా ధర్మారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.


సంగెం : మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ధర్మారెడ్డి

కాంగ్రెస్, బీజేపీ నుంచి భారీగా చేరికలు

కాట్రపల్లి గ్రామానికి చెందిన కాపులకనిపర్తి సొసైటీ డైరెక్టర్ మందాడి లక్ష్మారెడ్డితో పాటుగా పలువురు ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ముదిరాజ్ సంఘం నాయకులు యాదగిరి, చెక్క రాజేష్, దండుగుల రాకేష్, శివరాత్రి రాజు ఉన్నారు. బీజేపీ నుంచి ఎల్గూర్‌రంగంపేట మాజీ సర్పంచ్ ఇమ్మడి అమృతసమ్మయ్య, నాయకులు ఇమ్మడి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు బోనాల సతీష్, ఇమ్మడి మైసయ్యలతో పాటుగా పలువురు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ కళావతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ ఘొగిలిచర్లకు చెందిన ఆదర్శ యూత్ అసోసియేషన్ సభ్యులతో పాటు పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి చల్లా ధర్మారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు సదానందం, రాజు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి


రవీందర్‌చారి(ఫైల్)

రాయపర్తి : మండలకేంద్రానికి చెందిన సీనియర్ విలేకరి వలబోజు రవీందర్‌చారి(52) గుండెపోటుతో గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్‌రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, హనుమకొండ జిల్లా ప్రధానకార్యదర్శి తోట సుధాకర్, రవీందర్‌చారి మృతదేహం వద్ద నివాళులర్పించారు. వీరితోపాటు బీఆర్‌ఎస్ నాయకులు గుడిపూడి గోపాల్‌రావు, మూనావత్ నర్సింహానాయక్, బిల్లా సుధీర్‌రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, నంగునూరి అశోక్, ఎండీ నయీం, జాజునాయక్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

'పెద్ది'ని విమర్శించే అర్హత లేదు


సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వర్‌రావు

దుగ్గొండి : పూటకో పార్టీ మారే వారికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో గల పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో కొత్తకాలపు కాంగ్రెస్ నాయకుడు బీరం సంజీవరెడ్డి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆస్తులు కూడబెట్టుకున్నాడని విమర్శించడం సరికాదన్నారు. ఎలాంటి పదవి లేని సంజీవరెడ్డికి కోట్ల రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. రాష్ట్రంలోని పార్టీలన్నీ కలియ దిరిగిన ఘనుడు బీరంకు సభ్యత, సంస్కారం లేదన్నారు. మరోసారి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు కాట్ల భద్రయ్య, కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి, మేర్గు రాంబాబు, శంకేసి కమలాకర్, చందు గౌడ్, రవీందర్ నాయక్, కృష్ణ, రజినీకర్‌రెడ్డి, ఉమేష్ రెడ్డి, స్వామి, కొమరెల్లి పాల్గొన్నారు.

బీజేపీలో దళితులకు పెద్దపీట

- కేంద్రమంత్రి అర్జున్ ముండా

వర్ధన్నపేట : దళితులకు బీజేపీ పెద్దపీట వేస్తోందని కేంద్ర మంత్రి అర్జున్ ముండా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండేటి శ్రీధర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి రాధాకృష్ణన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.